# సంక్షేమంలో మనమే నంబర్‌వన్



వెంకటేశ్వర్లపల్లిలో బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

- మన పథకాలు దేశానికే ఆదర్శం
- హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్
- ఎలబోతారం నుంచి భారీ బైక్ ర్యాలీ

సైదాపూర్, అక్టోబర్ 5: అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ నంబర్‌వన్‌గా కొనసాగుతున్నదని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలవుతున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఎలబోతారం నుంచి మండల కేంద్రం దాకా 500 బైక్‌లతో బైక్ ర్యాలీగా తన తనయుడు యూత్ రాష్ట్ర నాయకులు వొడితల ఇంద్రనీల్ బాబుతో కలిసి వచ్చి శ్రేణులను ఉత్సాహపరిచారు. అనంతరం మండలకేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎంపీడీఓ కార్యాలయంలో సీఎంఆర్‌ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. రాయికల్‌తండాల్లో ఎస్టీ కమ్యూనిటీ భవనం, గ్రామ పంచాయతీ నిర్మాణ పనులు, వెంకటేశ్వర్లపల్లిలో మార్కెట్ కమిటీ ఆఫీస్‌ను ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకెళ్తున్నదన్నారు. గురుకులాల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని చెప్పారు. రైతులకోసం రైతు బంధు, రైతు బీమాను అమలు చేయడమేకాదు అనేక ప్రాజెక్టుల ద్వారా సాగుకు పుష్కలంగా నీరందిస్తున్నామని వివరించారు. బీఆర్‌ఎస్ అభ్యర్థిగా వరుసగా మూడోసారి సీఎం కేసీఆర్ తనను ప్రకటించారని, తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని, కార్యకర్తలే పార్టీకి పునాది అని చెప్పారు. మండలానికి నూతన మార్కెట్ మంజూరుచేయడంతోపాటు పలు కమ్యూనిటీహాళ్లకు నిధులు ఇచ్చినందుకు ఎమ్మెల్యేను సర్పంచ్ బొడిగ పద్మజకొంరయ్య, మాజీ సర్పంచ్ రాయిశెట్టి కోమల చంద్రయ్య, మహిళలు, గ్రామస్థులు కలిసి గజమాల, శాలువాతో సన్మానించారు. అంతకు ముందు మహిళలు కోలాటాలతో సతీశ్‌కుమార్‌కు స్వాగతం పలికారు. కార్యక్రమంలో జడ్పీవైస్‌చైర్మన్ పేరాల గోపాలరావు, ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, సింగిల్‌విండో చైర్మన్లు కొత్త తిరుపతిరెడ్డి, బిల్ల వెంకటరెడ్డి, సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు కొండ గణేశ్, ఆర్బీఎస్ మండల కోఆర్డినేటర్ రావుల రవీందర్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు చెల్మల్ల రాజేశ్వర్‌రెడ్డి, సర్పంచ్‌లు అబ్బిడి పద్మారవీందర్‌రెడ్డి, కాయిత రాములు, ఆవునూరి పాపయ్య, పైడిమల్ల సుశీలాతిరుపతిగౌడ్, కొత్త రాజిరెడ్డి, తాటిపల్లి యుగేందర్‌రెడ్డి, తొంట కాంతమ్మ, రేగుల సుమలతఅశోక్, మ్యాకల శిరీషాముకుందరెడ్డి, కందుల విజయానారాయణరెడ్డి, గుండేటి సునీతారాణి జయకృష్ణ, మిడిదొడ్డి సరితారమేశ్, చింత లతాకుమారస్వామి, చిట్టి ప్రత్యూష, బొడిగ పద్మజాకొంరయ్య, బత్తుల కొంరయ్య, ఏనుగుల ఐలయ్య, గాజర్ల సదానందం, బర్మావత్ అక్షయాశ్రీనివాస్‌నాయక్, ఎంపీటీసీలు బద్దిపడిగ అనితారవీందర్‌రెడ్డి, తొంట ఓదెలు, దిశ కమిటీ సభ్యులు బర్మావత్ శ్రీనివాస్‌నాయక్, ఓరుగంటి దేవేంద్ర, మండల కో ఆప్షన్ ఎండీ ఇమామ్, నాయకులు ముత్యాల వీరారెడ్డి, రాయిశెట్టి చంద్రయ్య, బెదరకోట రవీందర్, కూతురు విద్యాన్‌రెడ్డి, పోలు ప్రవీన్‌కుమార్, బొమ్మగాని రాజు, గోపగోని నవీన్, పెసరు కుమారస్వామి, ఓలాద్రి మహిపాల్‌రెడ్డి, చాడ ప్రకాశ్‌రెడ్డి, బర్మావత్ శంకర్‌నాయక్, బత్తుల లక్ష్మీనారాయణ, పూసాల అశోక్, కొత్త మధుసూదన్‌రెడ్డి ఉన్నారు.

# సర్వమతాలకూ సముచిత స్థానం



33వ డివిజన్‌లో బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న మేయర్ సునీల్‌రావు

- మేయర్ యాదగిరి సునీల్ రావు
- బతుకమ్మ చీరెల పంపిణీ

కార్పొరేషన్, అక్టోబర్ 5: ముఖ్యమంత్రి కేసీఆర్ సర్వ మతాలకూ సముచిత స్థానం కల్పిస్తున్నారని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు పేర్కొన్నారు. బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకొని కరీంనగర్ 33 వ డివిజన్‌లో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డలకు కానుకగా పంపిన బతుకమ్మ చీరెలను నగరపాలక సంస్థ ద్వారా మేయర్ యాదగిరి సునీల్‌రావు ఎస్‌బీఎస్ ఫంక్షన్ హాల్‌లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంప్రదాయ పండుగయిన బతుకమ్మకు ఆడ బిడ్డలకు కానుకగా చీరెలను కానుకలుగా అందిస్తున్నారని తెలిపారు. ప్రజలు సంతోషంగా బతుకమ్మ, దసరా పండుగలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

### వాడవాడల్లో బతుకమ్మ చీరెల పంపిణీ

బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బతుకమ్మ చీరెలను నగరపాలక సంస్థ పరిధిలోని 60 డివిజన్ల వారీగా ఆయా కార్పొరేటర్లు గురువారం తమ డివిజన్ కార్యాలయాల్లో పంపిణీ చేశారు. 37వ డివిజన్‌లో నగర డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి– హరిశంకర్ మహిళలకు చీరెలు పంపిణి చేశారు. 35, 59, 12, 18, 19వ డివిజన్లలో ఆయా కార్పొరేటర్ల ఆధ్వర్యంలో చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు ఎంతో సంతోషంగా జరుపుకొనే బతుకమ్మ పండుగ సందర్భంగా ఇంటికి పెద్దలా సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరెలు అందిస్తున్నారని పేర్కొన్నారు. నిరుపేద మహిళలు కూడా కొత్త బట్టలతో బతుకమ్మను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలనే ఈ చిరుకానుకను అందిస్తున్నారని తెలిపారు.



37వ డివిజన్‌లో చీరెలు పంపిణీ చేస్తున్న డిప్యూటీ మేయర్ స్వరూపారాణి

## ఎస్సారార్ అధ్యాపకుడికి డాక్టరేట్

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 5 : జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో గణిత శాస్త్రంలో సహాయ ఆచార్యుడిగా పనిచేస్తున్న దొంతుల పవన్‌కుమార్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందారు. ఆచార్య వీవీ హరగోపాల్ పర్యవేక్షణలో ఇంటిగ్రేటెడ్ మోడల్ ఫర్ ఫైండింగ్ మోస్ట్ ఎఫిషియన్ట్ సీసీఆర్ అండ్ బీసీసీ డీఎంయూఎస్ అనే అంశంపై చేసిన పరిశోధనలకు డాక్టర్ డిగ్రీ పొందారు. ఈ సందర్భంగా పవన్ కుమార్‌ను ప్రిన్సిపాల్ డాక్టర్ కల్వకుంట్ల రామకృష్ణ, టీజీసీజీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కే సురేందర్ రెడ్డి, గణిత శాస్త్ర శాఖాధిపతి డాక్టర్ ఎం అర్చన, అధ్యాపకులు డాక్టర్ కొమురయ్య, డాక్టర్ సత్యనారాయణ, స్టాఫ్ క్లబ్ కార్యదర్శి డాక్టర్ ఏ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు, ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ రాజు, డాక్టర్ మల్లారెడ్డి అభినందించారు. మున్ముందు మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.



షాపును ప్రారంభించి టిఫిన్ చేస్తున్న మంత్రి, మేయర్

## రాష్ట్రాభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం

మంత్రి గంగుల కమలాకర్

కార్పొరేషన్, అక్టోబర్ 5: రాష్ట్రంలో అభివృద్ధి మరింత వేగంగా సాగాలంటే సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం 12వ డివిజన్‌లోని వెంకటేశ్వరకాలనీలో పలు అభివృద్ధి పనులకు, ఎల్‌ఎండీ వద్ద నూతనంగా అభివృద్ధి చేసిన వాకింగ్ ట్రాక్, గిద్దెపెరుమాండ్ల ఆలయ సమీపంలో నూతనంగా అభివృద్ధి చేసిన వాకింగ్ ట్రాక్, ఎస్‌ఆర్‌ఆర్ కళాశాల మైదానంలో వాకింగ్ ట్రాక్‌పై ఏర్పాటు చేసిన లైటింగ్, శాతవాహన యూనివర్సిటీ సమీపంలో ఏర్పాటు చేసిన నైట్ ఫుడ్ బజార్‌ను నగర మేయర్ యాదగిరి సునీల్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 50 ఏళ్లుగా నగరంలో జరగని అభివృద్ధి తొమ్మిదేళ్లలో పూర్తి చేశామన్నారు. రాష్ట్ర అభివృద్ధిని చూసిన ఆంధ్ర నాయకులు మళ్లీ ఇప్పుడు సంపదను దోచుకునేందుకు కాంగ్రెస్, బీజేపీ ముసుగులో వచ్చి అడ్డావేసేందుకు కుట్రలు పన్నుతున్నారని దుయ్యబట్టారు. నగరంలో ఎక్కడ చూసిన అందమైన సీసీ రోడ్లు, చక్కటి డ్రైనేజీ వ్యవస్థ జిగేలు మంటున్న వెలుగు జిలుగులతో సుందరంగా తయారైందన్నారు. నగరానికి కేబుల్ బ్రిడ్జితో పాటుగా మానేరు రివర్ ఫ్రంట్ తీసుకువచ్చి నగర రూపురేఖలను మార్చామని తెలిపారు. మరోసారి ఆశీర్వదించి బలోపేతం చేస్తే ఐదేళ్లు సేవలందిస్తామని తెలిపారు. కార్యక్రమాల్లో కార్పొరేటర్లు తోటరాములు, రమణ, కలర్ సత్తన్న కొండ సతీశ్ పాల్గొన్నారు.



లేక్ పోలీస్‌స్టేషన్ సమీపంలో వాక్ ట్రాక్ లైటింగ్‌ను ప్రారంభిస్తున్న మంత్రి గంగుల, మేయర్

## కాంగ్రెస్, బీజేపీలకు ముస్లింలను ఓట్లడిగే హక్కు లేదు

కలెక్టరేట్, అక్టోబర్ 5 : మైనార్టీలను మభ్యపెట్టి మోసం చేస్తున్న కాంగ్రెస్, బీజేపీలకు ముస్లింలను ఓట్లడిగే హక్కులేదని, ఎంఐఎం నగరాధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పేర్కొన్నారు. గురువారం నగరంలోని దారుసలాంలో మైనార్టీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ముస్లిం మహిళలకు అందజేస్తున్న కుట్టుమిషన్లను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. ఏడు దశాబ్దాల్లో కాంగ్రెస్ చేయని అభివృద్ధిని తొమ్మిదేండ్లలో బీఆర్‌ఎస్ చేసి చూపించిందన్నారు. మైనార్టీల సంక్షేమంకోసం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ముఖ్యమంత్రి కేసీఆర్ ముస్లింల ఆశాజ్యోతిగా మారారని కొనియాడారు. బీఆర్‌ఎస్‌ను రాబోయే ఎన్నికల్లో ఆదరించి, అక్కున చేర్చుకుని ఆపార్టీ అభ్యర్థులకు అండగా నిలువాలని పిలుపునిచ్చారు. దేశంలోనే ఆదర్శవంతమైన సీఎంగా కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారని, అన్ని వర్గాలతో సమానంగా ముస్లింలకు సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యతనిస్తూ, వందశాతం సబ్సిడీతో కూడిన పథకాలు అమలు చేస్తుండటం ఆయన ఉదారతకు నిదర్శనమని చెప్పారు. మైనార్టీ బంధు ద్వారా రూ.లక్ష ఆర్థిక సాయమందించి స్వయం ఉపాధి పొందేలా ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ముస్లిం మహిళలు సొంతకాళ్లపై నిలబడి జీవించేలా కుట్టు మిషన్లు పంపిణీ చేసే బృహత్తర కార్యక్రమం దేశంలో ఎక్కడా లేదన్నారు. ఇతర రాష్ట్రాల్లో పర్యటించిన సందర్భంలో షాదీ ముబారక్, ఆసరా పెన్షన్, రూ.లక్ష సబ్సిడీ లోన్, కుట్టు మిషన్ల పంపిణీ, ఓవర్సీస్ స్కాలర్ షిప్, మైనార్టీ గురుకులాలు ఎక్కడా కనిపించలేదన్నారు. మైనార్టీ గురుకులాల్లో రాబోయే పదేళ్లలో ముస్లిం పిల్లలు వైద్యులు, ఇంజినీర్లు, సైంటిస్టులు, సివిల్ సర్వెంట్లుగా ఎదిగేలా చదువుతున్నారన్నారు. ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ పిలుపుతో కరీంనగర్ అసెంబ్లీ నుంచి మరోసారి బరిలో నిలిచిన గంగుల కమలాకర్‌ను ఎమ్మెల్యేగా, బోయినపల్లి వినోద్‌కుమార్‌ను పార్లమెంటు సభ్యుడిగా అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. ముస్లింల శ్రేయస్సుకోసం హైదరాబాద్‌లో 125 ఎకరాలు, కరీంనగర్‌లో 8 ఎకరాలు, మినీ హజ్ హౌస్‌కు రెండెకరాల భూమిని కేటాయించడం రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతతకు నిదర్శనమన్నారు. ఇందుకోసం కృషి చేసిన ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, మంత్రి గంగుల కమలాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఎంఐఎం నగర కార్యదర్శి బర్కత్ అలీ, నాయకులు సయ్యద్ మొయిజుద్దీన్‌ఖాద్రీ, కమరుద్దీన్ ఖాజా, అతీఫ్ అతీనా, ఇబ్రహీం, అబ్బాస్‌షమీ పాల్గొన్నారు.